GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 31-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన ప్రేమ జంట.

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** జూలూరుపాడు మండల పరిధిలోని అన్నారు పాడుకు గ్రామానికి చెందిన అమ్మాయి జూలూరుపాడు కు చెందిన అబ్బాయి దేవాలయంలో పెళ్లి చేసుకొని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఈ క్రమంలో అమ్మాయి తల్లిదండ్రులు కూతురు మిస్సయింది అనే విషయమై జూలుపాడు పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ క్రమంలో ప్రేమ జంటను గుర్తించిన పోలీసులు పోలీస్ స్టేషన్కు రప్పించారు ఈ క్రమంలో మాట్లాడేందుకు పోలీస్ స్టేషన్కు వచ్చిన అమ్మాయి తల్లిదండ్రులు వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్లోకి చొచ్చుకుని వచ్చేందుకు ప్రయత్నం చేశారు తలుపులు కిటికీ డోర్లు తీసేందుకు ప్రయత్నం చేయగా పరిస్థితిని అర్థం చేసుకున్న ఎస్సై బాధావత్ రవి విషయాన్ని డీఎస్పీ రెహమాన్ కు వివరించారు రంగంలోకి దిగిన డిఎస్పి 20 నిమిషాల్లో జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు అదనపు బలగాలతో చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# విజిలెన్స్ నిత్య జీవితంలో భాగం కావాలి

- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి
- దోషులను పట్టుకోవడమే కాదు.. తప్పులను ముందుగానే నివారించలి...
- అదే నిజమైన విజిలెన్స్
- విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో విజిలెన్స్ డీజీ శిఖా గోయల్



2లో





# తుఫాను ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి

- వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో నేడు ఏరియల్ సర్వే నిర్వహించనున్న సీఎం
- జిల్లా కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు

3లో



# మునుగోడు అభివృద్దే నా లక్ష్యం

- లక్కారం, చౌటుప్పల్ చెరువులలో ప్రత్యేక పూజలు...
- చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక....
- నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దు...
- మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.అక్టోబర్ 30. క్రైమ్ మిర్రర్ :** తాను రాజీనామా చేయబోతున్నట్లు, బీఆర్ఎస్ పార్టీ, సొంత పార్టీలోని కొంతమంది తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఇటువంటి వదంతులను నమ్మవద్దని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని


3లో

# విజిలెన్స్ నిత్య జీవితంలో భాగం కావాలి

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి, నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని,




నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. సింగరేణి 136 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శిఖా గోయల్ను ఘనంగా సన్మానించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, శ్రీ గౌతమ్ పొట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.




# తుఫాను ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి

**కొత్తగూడెం ,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావం ఉన్న జిల్లాల్లో ప్రభుత్వం పూర్తిస్థాయి అప్రమత్తతతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు సమన్వయంతో అత్యవసర చర్యలు చేపట్టాలని సీఎం జిల్లాల కలెక్టర్లను, అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గురువారం పరిస్థితులను సమీక్షించారు. భద్రతా, సహాయక చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. "వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బుధవారం జరిగే వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలిపారు శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తుఫాను ప్రభావిత జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అండగా నిలవాలని, ప్రతి స్థాయిలో అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. "ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగాఉందని , ఏ ఒక్కరికి ప్రాణ ,ఆస్తి నష్టం పశు నష్టం, పంట నష్టం జరగకుండా అధికారులు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని సీఎం జిల్లా కలెక్టర్లను వివిధ శాఖల అధికారులను సీఎం ఆదేశించారు , అదేవిధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదకర ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయాలని, వాగులు, వంకల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అవసరమైనచోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని, అత్యవసర వైద్య సేవలను తక్షణం అందుబాటులో ఉంచాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించడమే కాక, డ్రోన్ల ద్వారా తాగునీరు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. వరంగల్‌లో వరద బాధితులకు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం అక్కడికి తరలించాలని, హైడ్రా సిబ్బంది ,,సహాయక సామాగ్రిని వినియోగించి ప్రజలకు తక్షణ సాయం అందించాలన్నారు. సీఎంతో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంది శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్



**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీలో గత కొంత కా లంగా బద్ధ శత్రువుగా ఉన్న ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి నీ మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కంది శ్రీనివా స్ రెడ్డి బామర్ది అఖిల్ రెడ్డి పెద్దకర్మ గురువారం బేల మం డలము సిర్సన్న గ్రామంలో జ రుపడంతో వారి స్వగృహానికి వెళ్లి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నీ ప్రార్థిస్తూ వారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు.అనంతరం కంది శ్రీనివా స్ రెడ్డి తో మాట్లాడుతూ అఖి ల్ రెడ్డి మరణం పట్ల సాజిద్ ఖాన్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి, సాజిద్ ఖాన్ ల మధ్య గ త కొంత కాలంగా పచ్చి గడ్డి వే స్తే బగ్గు మనే చందంగా ఉండే ది. కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురికావడానికి కంది శ్రీనివాసరెడ్డి ప్రధాన కారణంగా భావించి వారు పార్టీకి దూరంగా కొంతకాలం ఉన్నారు. అంతేకాదు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్లను కాదని ఆ సమయంలోనే కాం గ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివా స్ రెడ్డి అసెంబ్లీ టికెట్టు దక్కిం చుకోవడం వల్ల తీవ్ర నిరాశ ని స్పృహలకు లోనయ్యారు. కం ది శ్రీనివాసరెడ్డి వల్లే తమకు టి కెట్టు దక్కకుండా పోయిందని భావించి కాంగ్రెస్ పార్టీకి దూ రంగా ఉండి స్వతంత్రంగా ఎ న్నికల బరిలో నిలిచారు. దీం తో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అ భ్యర్థిగా కంది శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నిక ల్లో తమ ఓటమికి కారణం సీ నియర్లేనని ఫిర్యాదు చేయడం వల్ల సాజిద్ ఖాన్ వర్గం ను కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎప్పు డూ కూడా ముఖాముఖి గా కలువ లేక పోయారు. ఇటీవల కంది శ్రీనివాస్ రెడ్డి బామ్మర్ది అఖిల్ రెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. అయితే సాజిద్ ఖాన్ స్వయానా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీ యాం శంగా మారింది.



# మునుగోడు అభివృద్ధే నా లక్ష్యం...దుష్ప్రచారాలను నమ్మవద్దు



లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని పలు చెరువులను పరిశీలించి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చెరువులు పూర్తిగా నిండడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, కార్యకర్తగా అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తాను పార్టీ మారుతున్నానని కావాలని బీఆర్ఎస్ వాళ్లు, తమ పార్టీలోని కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు తానే స్వయంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడిస్తానని తెలిపారు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దని కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ డెవలప్మెంట్ కు 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్దబోతుందన్నారు.చౌటుప్పల్ చెరువు నుండి ఏలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరదనీరును డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చెరువు నిండినప్పుడు చెరువు కట్టకు దిగువన ఉన్న కాలనీలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.తన ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదని తెలిపారు. ఈ




కార్యక్రమంలో ఆర్డీఓ వి శేఖర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, బాబా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# నష్ట పోయిన రైతులకు ఎకరాకు 40 వేలు ఇవ్వాలి

- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి
- వేములపల్లి మండల బిజెపి అధ్యక్షులు పెదమాం భరత్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** తాజాగా వచ్చిన తుపాను 'మోంథా' మరియు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుల పొలాలను వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో బీజేపీ వేములపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ మాట్లాడుతూ... తుపాను 'మోంథా' కారణంగా మండలంలోనీ అనేక గ్రామాలలో చేతికొచ్చిన పంట అధిక వర్షానికి,గాలి దుమారాలకు వరి పైరు నేలకొరిగి పూర్తిగా నీట మునిగా అన్నారు. దీంతో రైతులు కన్నీటి



పర్యంతమవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ అధికారులు, రెవిన్యూ సిబ్బంది నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి ప్రతి ఎకరాకు 40 వేల రూపాయల పంట నష్టం కింద అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతుకు న్యాయం చేకూరి ఉండేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పసల్ బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జవ్వాజీ సత్యనారాయణ, చల్లమల్ల సీతారాం రెడ్డి, పెదమాం వెంకన్న, మండల బిజెపి నాయకులు పెదమాం ప్రసాద్,చక్కని ఉపేందర్, మజ్జిగపు రాంరెడ్డి మాతంగి ప్రభాకర్, సోమయ్య, అనిల్, మహేష్, సతీష్, రైతులు పండుగ అంజయ్య, పండుగ లింగయ్య, మహబూబ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు...

## బోడంగిపర్తిలో కొనసాగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- నేడు స్వామివారి కళ్యాణ మహోత్సవం



**చండూరు, క్రైమ్ మిర్రర్:** బోడంగిపర్తి గ్రామంలో నెలకొని ఉన్న మంచికంటి వారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 22వ బ్రహ్మోత్సవా వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. మూడు రోజులు నిర్వహించే ఈ బ్రహ్మోత్స వేడుకల్లో 2వ రోజు కార్తీక శుద్ధ నవమి గురువారం ధ్వజ కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ట, గరుడ హెూమ%శీ%, ,బలిహారం, సుదర్శన హెూమం,ఆరాగింపు లాంటి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శు క్రవారం ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహించబడుతుందని, కళ్యాణ అనంతరం భక్త మహాశయులకు అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవాలయ చైర్మన్ మంచికంటి వెంకట్ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నరసింహాచార్యులు,అర్చకులు బ్రిజేష్ శుక్ల, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత చేనేత కుటుంబాల్ని ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం

**చండూరు,క్రైమ్ మిర్రర్:** చండూరు ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా చేనేత మగ్గం గుంటల్లోకి వర్షపు నీరు ప్రవేశించి, చీరలు, నూలు మరియు నేయడానికి ఉపయోగించే సామాగ్రి పూర్తిగా నష్టపోయారు. చేనేత వృత్తిదారులు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి వలన వృత్తిదారులు పనిని కొనసాగించలేని స్థితికి చేరుకున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి, చేనేత వృత్తిదారులకు అవసరమైన సాయం చేసి ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రభావిత ప్రాంత అంగడిపేట రాజీవ్ కాలనీని సందర్శించి చేనేత వృత్తిదారుల పరిస్థితిని పరిశీలించారు. బాధితులకు అందించాల్సిన సహాయ సహకారాలతో పాటు తగిన ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి వెంకటేశం, చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, ఉపాధ్యక్షుడు బొల్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలంలోని సూరారం గ్రామంలో ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం, నూతనంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, ములకల శ్రీనివాస్, నాగుల బాపురెడ్డి, చల్ల మహేష్, చల్ల చిన్నన్న, చుక్క మల్లయ్య, దుర్గయ్య, చినోళ్ళ రాములు, ఓడేటి రాజిరెడ్డి, రత్న లచ్చిరెడ్డి, నాగుల నారాయణ కాంట్రాక్టర్ రమేష్ , కార్యదర్శి అంజలి, కారోబార్ రాజమౌళి, శివకేశవ ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిరుపేదలను గుర్తించడమే కె.ఆర్.జి ఆర్ ఆర్మీ ఫౌండేషన్ లక్ష్యం

- **కూలిపోయిన ఇంటిని చూసి చలించి 10,000 ఆర్థిక సహాయం**
- **కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 30(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని నేతికర్ శ్రీనివాస్ ఇల్లు గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు కూలిపోవడంతో కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్ విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడలో నడవడమే ఆయన ధైర్యంమని, ఏలాంటి ఇబ్బందులు ఉన్నా మా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట ప్రతినిధి అక్టోబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు స్టాక్ రిజిస్టర్ మందుల స్టాకు తదితర అంశాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఓపి ఎన్ని వస్తున్నాయని అడిగారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత పై మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ఓపీ రిజిస్టర్ ప్రకారం 95 మంది రోగులకు 75 మందికి మాత్రమే మందులను ఇచ్చారని కలెక్టర్ ప్రశ్నించగా 75 మందికి మాత్రమే మందులు అవసరమని, మిగతా వారు కేవలం వైద్య పరీక్షలు మాత్రమే చేసుకున్నారని ఫార్మాసిస్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోధనా అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమ్మేటివ్ అసిస్మెంట్ పరీక్షలను జరగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులకు అందించే భోజనం సదుపాయల పై ఆరా తీశారు. విద్యార్థులకు ఫుడ్ సేఫ్టీ ముఖ్యమని విద్యార్థులకు భోజనం అందించక ముందు కమిటీ ద్వారా టేస్ట్ చేయాలన్నారు. మెస్ కమిటీ ఫాం చేశారా? మెస్ కమిటీలో ఎంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కసారి రిజిస్టరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. (లార్నింగ్ ఇంప్రువెంట్ ప్రోగ్రాం ) పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వెనుక బడిన %జ, ఐ% గ్రూప్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలన్నారు. FRS ద్వారా విద్యార్థుల అటెండెన్స్ కు , జనరల్ రిజిస్టర్ కు తేడా ఉండడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. FRS రిజిస్టర్, అకాడమిక్ గైడ్లెన్స్ రిజిస్టర్ లో విధిగా అన్ని వివరాలు ఉండాలన్నారు.దవిద్యార్థులు క్రమం తప్పకుండ పాఠశాలకు వచ్చేటట్లు చూడాలన్నారు. 800 వందల పైచిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. FRS కు ఎంతమంది సిద్ధం అవుతున్నారనీ, లైబ్రరీ లో ఎన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని పార్ట్ 1 బుక్స్ వచ్చాయా ? పార్ట్ 2 బుక్స్ అందాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో పరికరాల పై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు ఎలా బోదిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ లో ఏయే ఆట వస్తువులు ఉన్నాయని అడగగా వాలి బాల్, ఫుడ్ బాల్ మరియు బ్యాట్, చెస్, ఆటవస్తువులు ఉన్నాయని రోజూ ఆడుతామని కలెకర్ కు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు మరుగుదొడ్లు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆమె శాంక్షన్ చేయిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎం గోవిందా రాజు,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సి ఎం ఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ యాదయ్య మండల విద్యాశాఖ అధికారి బాల కిష్టప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత పాల్గొన్నారు.

# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ రిజిస్టర్‌ని సస్పెండ్ చేయాలి : ఓయూ జెఏసి చైర్మన్ సోంపంగి పంగి అఖిల్.



**కోదాడ అక్టోబర్ 30 ( క్రైమ్ మిర్రర్)-:** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఉపకులపతి నిత్యానందరావు సమక్షంలో దళిత బహుజన విద్యార్థులపై వివక్ష చూపిస్తున్న రిజిస్టర్ ను సస్పెండ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ సోంపంగి అఖిల్ డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. ఓ దళిత బహుజన విద్యార్థికి ఫెలోషిప్ విడుదలైన సంతకం విషయంపై సంభాషణ జరుగుతుండగా విసి ముందే పక్కనే కూర్చొని ఉన్న రిజిస్టర్ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు మీకు సంతకం పెట్టడం దండగా దండగ అని చెప్పడంతో పాటు ఆగ్రహానికి లోనై అసభ్య పదా జలంతో ప్రవర్తించారని అన్నారు. అక్కడితో ఆగని రిజిస్టర్ మీ సంగతి చూస్తా అంటూ వైస్ ఛాన్సర్ ఉన్న సైతం లెక్కచేయకుండా బయటికి వెళ్లిపోయారు. కావున విద్యార్థులను కులం, వర్గాల పేరుతో దూషిస్తూ అదేవిధంగా విద్యార్థుల ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి చూస్తున్న వైస్ ఛాన్సర్ ను సైతం గౌరవం ఇవ్వని రిజిస్టర్ కోట్ల హనుమంతరావును రిజిస్టర్ పదవి నుండి తొలగించాలని, లేని పక్షంలో యూనివర్సిటీ లో ఉన్న బహుజన విద్యార్థులందరినీ ఐక్యం చేసి రిజిస్టర్ ను సస్పెండ్ చేసే వరకు ఉద్యమిస్తామని తెలిపారు.

# పరామర్శించి...ఆర్థిక సహాయం అందజేత

- **పోలగొని సైదులు గౌడ్**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలంలోని ఉకొండి గ్రామానికి చెందిన మేడి చంద్ర స్వామి కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. విషయం తెలుసుకున్న ఊరుకోండి మాజీ ఎంపీటీసీ పోలగోని సైదులు గౌడ్ కామినేని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు.. గుర్రాల సురేష్, ఎరమాద రత్నం, దెండే నరసింహా, ధోటి సాయి పాల్గొన్నారు.



## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

**ఎన్ఎస్ఎస్ పి ఓ డి రమేష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్**




**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలం బెగుళూరు గ్రామంలో రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ పి ఓ డి రమేష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాళేశ్వరం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి సుష్మిత బొమ్మపూర్ డాక్టర్ వినయ్ ఏఎన్ఎమ్స్ మరియు ఆశా వర్కర్లు బెగుళూరు ఎక్స్ సర్పంచ్ రాజయ్య మరియు బెగుళూరు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సుష్మిత గ్రామస్తులకు సుమారుగా 50 మందికి పైగా మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ 50 మందికి రక్త పరీక్షలు బిపి షుగర్ జ్వరం మొదలైన వ్యాధులకి సంబంధించిన మందులు పంపిణీ చేయడం జరిగింది. తర్వాత డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎక్కువమందికి ఎనీమియా ఉన్నట్లుగా గుర్తించి మరియు సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థులకు సెమినార్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు కరుణ ప్రకాష్ వైద్య సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎన్ఎస్ఎస్ పిఓ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో శిశు విక్రయాలు జరుగుతే చట్టరీత్యా నేరమని అందుకు చర్యలు ఉంటాయని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏ సి డి పి ఓ వెంకటమ్మ మాట్లాడుతూ గురువారం చిట్యాల నాలుగవ అంగన్వాడి కేంద్రం గర్భిణీ స్త్రీలకు లింగ వివక్షత పైన అక్రమ దత్తత గురించిగర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి శిశువు విక్రయాలు అక్రమ దత్తత జరగకుండా జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్రమ దత్తత తీసుకున్న వారిపైన ఇచ్చిన వారిపైన ఎఫ్ఐఆర్ బుక్ చేయడం ఏడు సంవత్సరాలు జైలు శిక్ష అని ఇంటింటికి గృహ సందర్శనం చేయడం గర్భిణీలకు తల్లులకు తదితరులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత అంగన్వాడి టీచర్ మమత గర్భిణీ స్త్రీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 7న పాఠశాల స్థాయి చెకుముకి పోటీలు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** వచ్చేనెల 7న పాఠశాల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను స్థానిక ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ ఉట్కూరి సుధాకర్ రెడ్డితో కలిసి బుధవారం విడుదల చేశారు. సైన్సు సంబరాలు 2025 లో భాగంగా నిర్వహిస్తున్నామని ఇది ఒక సైన్స్ పండగని తెలిపారు. 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి పోటీలు ఉంటాయన్నారు. డిసెంబర్ 12 నుంచి 14 వరకు రాష్ట్రస్థాయి సంబురాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు చేపూరి సతీష్ కుమార్, చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిన నేటికీ అనేక ఐకెపి,సింగల్ విండో కేంద్రాల్లో కొనుగోలు జరగకపోవడంతో మార్కెట్లలో నిలువ ఉన్న ధాన్యం ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు పూర్తిగా తడిసి మొలకలు వస్తున్నాయని వెంటనే ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెలరాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 36 గ్రామాల్లో ఐకెపి సింగల్ విండో కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వం అన్ని గ్రామాల్లో కొనుగోలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి మొలకలెత్తి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, నాయకులు వేముల చంద్రయ్య, కోమ్మిడి సత్తిరెడ్డి,నారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి

**మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం: రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్**



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఘన విజయం సాధిస్తుందని రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మాగంటి సునీత కార్యాలయంలో ఆమెకు శివ ప్రకాష్ బొకే ఇచ్చి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, భారీ మెజార్టీతో మాగంటి సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాగంటి వాత్సల్యనాథ్, కళ్యాణ్, శరత్, రాజు, చిరంజీవి, కృష్ణ, సాయి ఉన్నారు.

# పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడంగ్పేట్ పాత గ్రామపంచాయతీ సర్కిల్ లో కొత్తగా ఏర్పాటైన పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఆర్థిక, బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం ఆనందదాయకమని తెలిపారు. బ్యాంక్ విస్తరణతో ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామీడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనందరెడ్డి, ఏనుగు రామిరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పుట్టగళ్ళ సంతోష్, పెద్దబావి మహేందర్ రెడ్డి, కర్రె బల్వంత్, అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ చెరువును సందర్శించిన పబ్బు రాజు గౌడ్



**చౌటుప్పల్.అక్టోబర్ 30. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఊర చెరువును కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డితో కలిసి గురువారం సందర్శించి చౌటుప్పల్ చెరువులోకి వస్తున్న వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అలుగు ప్రాంతాన్ని పరిశీలించి ముంపు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. పలు కాలనీలలో తిరిగి ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, సందగళ్ల సతీష్ గౌడ్,పాక చిరంజీవి తదితరులు పాల్గొనారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తాడు**





**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తమ మద్దతు తెలియజేస్తున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మహిళలు, యువకుల మద్దతు కాంగ్రెస్ కి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రమేష్ గురువారం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దోచుకు తిన్నారని విమర్శించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో యాభై లక్షల రూపాయల అంచనాతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నో 12 లో సీసీ రోడ్ నిర్మాణ పనులను దగ్గరుండి పరిశీలించడం జరిగిందని, ప్రజలు కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో



చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, దేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుల్లపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ప్యూర్ ఓ నేచురల్ వేర్హౌస్ ఎగ్జిక్యూటివ్" కంపెనీ లో గణేష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో పనిచేస్తున్న గణేష్ మానేశాడు. గణేష్ అనే కార్మికుడు కి ఒక నెల వేతనం, 35000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా గణేష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు గణేష్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ప్యూర్ ఓ నేచురల్ వేర్హౌస్ ఎగ్జిక్యూటివ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఒక నెల వేతనం మొత్తం 35000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు గణేష్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ ఫ్లైఓవర్పై ఘోర ప్రమాదం

**ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి**



**బాలానగర్, అక్టోబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫ్లైఓవర్పై గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం మైత్రివనం కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన విష్ణుమొలకల రోహన్ దేవ్ (21) తన ఏప్రిల్లా 660 స్పోర్ట్స్ బైక్‌పై (%+08%0770) వేగంగా ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. అతి వేగం కారణంగా రోహన్ దేవ్ బైక్‌పై అదుపు కోల్పోయి బైక్ మొదట రోడ్డు డివైడర్‌ను ఢీకొని, అనంతరం ఎదురుగా పూల కుండీని బలంగా బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో రోహన్ దేవ్ తలకు బలమైన గాయాలు కావడంతో ప్రమాద స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ పేర్కొన్నారు.

# అక్రమంగా డీజిల్ నిల్వ... కేసు నమోదు

**చౌటుప్పల్.అక్టోబర్ 30. క్రైమ్ మిర్రర్ :** అక్రమంగా డీజిల్ నిల్వ చేసి అమ్ముతున్న వ్యాపారిపై కేసు నమోదు చేసిన ఘటన గురువారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చౌటుప్పల్ మండల పరిధిలోని రెడ్డి భావి ఎక్స్ రోడ్లో రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి మల్లేష్ అనే వ్యక్తి అక్రమంగా డీజిల్ అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న చౌటుప్పల్ పోలీసులు గురువారం ఉదయం 11:30 గంటలకు రెడ్డిబావి ఎక్స్ రోడ్‌లో నందగిరి మల్లేష్(60) ఇంట్లో పోలీసులు తనిఖీలు నిర్వహించగా అక్కడ 120 లీటర్ల డీజిల్,ఒక పైపును గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.ప్రభుత్వ అనుమతి లేకుండా డీజిల్ అమ్ముతుండడంతో డీజిల్ నిల్వచేసిన క్యాన్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.



# కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

- విద్యావంతుడు, సేవ కార్యకమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నవీన్ యాదవ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోని ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, జామియా మసీద్, నూర్ మసీద్, న్యూస్ సుల్తాన్ నగర్, నేతాజీ నగర్, రాజీవ్ నగర్ పార్క్ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డా. ఆర్ భూపతి రెడ్డి, తూడి మేఘా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి, గణేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఇన్ ఛార్జ్ చైర్మన్లు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి, చైర్మన్ వరంగల్ కూడా, గుత్తా అమిత్ రెడ్డి, చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ డెవలప్మెంట్, తహర్ బిన్ హమ్దాన్ చైర్మన్ ఉర్దూ అకాడమీ కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి బృందంతో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే. ఆయన యువ నాయకుడు, విద్యావంతుడు, సేవ కార్యకమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి. అందువల్ల ప్రతి ఓటరును కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేయమని, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను అని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, సుంకన్న, శేఖర్ గజానంద్, రాము గౌడ్, అహమద్, హర్షద్ సోను, జెల్ల శివ, సతీష్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాము, పల్లపు వేణు, జాకిర్ పాషా, సురేందర్, కృష్ణ మూర్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలతో జోష్ నింపారు.



# విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి చిలువేరు దుర్గయ్య



**చౌటుప్పల్. అక్టోబర్ 30. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యార్థులకు అందవలసిన ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి చిలువేరు దుర్గయ్య అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాల నుంచి సుమారుగా 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రైవేట్ యాజమాన్య సంస్థలు, వివిధ సంఘాలు గత కొంతకాలంగా వివిధ విద్యార్థి సంఘ నాయకులు నిరసన,ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, బకాయిలను విడుదల చేయలేక రేవంత్ రెడ్డి ప్రైవేటు విద్యా సంస్థల పైన విజిలెన్స్ దాడులు చేస్తామనే బెదిరింపు ధోరణి సరైనది కాదని ఆయన అన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అద్దెలు, ఉద్యోగుల జీతాలు చెల్లించలేక దీనావస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రియంబర్స్మెంట్ విడుదల చేసి, ఇటు ప్రైవేటు యాజమాన్యాలను, అటు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని కోరారు. కాలయాపన చేస్తూ ప్రైవేట్ యాజమాన్యాన్ని బెదిరింపు చేయడం సరైనది కాదని ఆయన హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణీత కాలంలో స్కాలర్షిప్లను విడుదల చేసి, తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ సమక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేయవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ స్నాతకోత్సవ్ 2025" గ్రాడ్యుయేషన్ వేడుక..

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** వాణిజ్యం , నిర్వహణ విద్యలో ప్రముఖ పేరున్న అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ తన వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుక, స్నాతకోత్సవ్ 2025, ను హైదరాబాద్లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 2022%-%2025 గ్రాడ్యుయేషన్ బ్యాచ్, అధ్యాపకులు కుటుంబాలకు గర్వకారణంగా నిలిచిందనీ నిర్వాహకులు తెలిపారు. ఏజిఐ చైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు పట్టుదల, ఆవిష్కరణ, సమగ్రతతో నాయకత్వం వహించాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, విశిష్ట అతిథిగా సిఎంఎ ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేష్ రెడ్డి లు హాజరయ్యారు. వివిధ శాఖలు, రంగాలలో టాపర్లకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కె. మేఘవర్ష రెడ్డి ఓవరాల్ టాపర్ అవార్డు అందుకున్నారు, తరువాత స్థానాల్లో ప్రొద్దుటూరి తనుశ్రీ, శాలిని, మేఘనా సర్దివాల్ లు ఉన్నారు. 2 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాలలోకి అడుగుపెట్టడంతో వేడుక ముగిసిందనీ , నైతిక భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య నిపుణులను పెంపొందించడంలో ఏజీఐ నిబద్ధతను పునరుద్ఘాటించిందనీ ఈ సందర్భంగా తెలిపారు.




## రైతులను ఆదుకోవాలి : పెంబళ్ల జానయ్య



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మొంథా తుపాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య డిమాండ్ చేశారు.. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అధికారులు పంట నష్టం గుర్తించి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తుఫాను కు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: బత్తినేని హనుమంతరావు



**కోదాడ అక్టోబర్ 30 ( క్రైమ్ మిర్రర్):** , కోదాడ: రెండు రోజుల క్రితం కురిసిన మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకొని ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల కార్యదర్శి బత్తినేనిహనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ఉన్న గ్రామాల మొంథా తుఫాన్ కారణంగా వరి పంటతో, పాటు ఇతర పంటలు నీట మునిగి కిందపడిపోయి పొలాలలో నీళ్లు నిలవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని వారందరినీ ప్రభుత్వం ఆదుకొని ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతుల దయనీయ పరిస్తితిని అర్థం చేసుకొని రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని తెలిపారు. రైతు ఆరు కాలం పంటను పండించి కోసుకునే సమయానికి ఈ తుపాను వచ్చి రైతులను ఆర్థికంగా కుంగదీసిందని అన్నారు. నష్టపోయిన రైతులకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## సింగారంలో పంట పరిశీలన

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మొంథా తుపాన్ కారణంగా మునుగోడు మండల పరిధిలోని సింగారం లో వర్షాలకు గురైన పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్ , మండల వ్యవసాయాధికారి ఎస్ పద్మజ పరిశీలించారు..రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఏఈఓ మాదగొని నరసింహ రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ నేత మాధవరం నరసింహారావు జన్మదిన వేడుకలు

- ప్రముఖ నాయకులు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున హాజరు..
- పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బీఆర్ఎస్ యువజన విభాగం

**ఎల్బీ నగర్, అక్టోబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మలిదశ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ యువజన విభాగం రంగారెడ్డి జిల్లా మాజీ ఇన్‌చార్జి, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ ముద్దుబిడ్డ మాధవరం నరసింహారావు జన్మదిన వేడుకలు గురువారం బి.ఎన్.రెడ్డి నగర్ లో ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా నరసింహారావు ముందుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లను వారి నివాసాలలో కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు కూడా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం బి.ఎన్.రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు నరసింహారావు అభిమానులు, స్నేహితులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అభిమానులు కేక్ కట్ చేయించి, పూల బోకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగ నాయకులు గుర్రం శ్రీకాంత్ రెడ్డి, సింగిడి నవీన్ కుమార్, రమేష్, నర్రా ప్రశాంత్ రెడ్డి, బత్తుల నాగార్జున్ గౌడ్, శ్రీకాంత్, ప్రశాంత్ రావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



**పేదలకు అన్నదానం కార్యక్రమం**

మాధవరం నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగ సీనియర్ నాయకుడు నర్రా ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, మాధవరం నరసింహారావు వంటి నాయకులు ఉద్యమంలో చేసిన సేవలు యువతకు ఆదర్శం. ఆయన ఆశీర్వాదంతో ప్రజల సేవే మా ధ్యేయం అని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో యువజన నాయకులు కేక్ కట్ చేసి, మాధవరం నరసింహారావును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల పరిశీలన



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల దెబ్బ తిన్న పంటపై , నీట మునిగిన పంటపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఎర్రుల రామలింగం కి చెందిన పత్తి పంటను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ని ఎకరాలలో సాగు చేసారు అని రైతును అడగగా నాలుగు ఎకరాలలో సాగు చేసానని ఒక్కసారి పత్తి తీసామని రెండో సారి తీయుటకు సిద్ధం అయ్యే లోపు వర్షంతో తడిచి పత్తి దెబ్బ తిన్నదని వివరించారు.అనంతరం నూతనకల్– తాళ్ల సింగారం రోడ్డులోని తుమ్మల చెరువు అలుగు పోయటం వల్ల నీట మునిగిన పంటను పరిశీలించారు. పొలాల్లాలో నీరు పోయేందుకు తగ్గిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఏ ఈ ని అలాగే పంట నష్టం పై నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతులు త్వరగా మా భూములకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరగా మీ సమస్య త్వరలో పరిష్కారం కాబోతుందని ఇప్పటికే క్షేత్ర స్థాయి లో పరిశీలన చేసి, నోటీసులు ఇచ్చి,సర్వే చేశామని త్వరలో మీకు పట్టాలు ఇచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే సూర్యాపేట– దంతాలపల్లి రోడ్డులో గుండ్ల సింగారం వద్ద పాలేరు వాగు పై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. అంతకుముందు నూతనకల్ వద్ద ఉన్న మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్ని గన్ని సంచులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు త్వరగా సరఫరా చేయాలని ఆదేశించారు.అక్కడే ఉన్న హమాలీలతో మాట్లాడారు.ఈనాటి కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపిడిఓ సునీత, ఏ ఓ మల్లారెడ్డి,ఎంపిఓ శశికళ, ఏఈఓ జానయ్య ,భవ్య తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం కులస్తులకు అండగా ఉంటా: గుంట శ్రీశైలం



**మందమర్రి టౌన్ అక్టోబర్ 30 క్రైమ్ మిర్రర్:** భీమినిలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో జారిపడి మరణించిన కార్తీక్ కుటుంబాన్ని మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు గుంటా శ్రీశైలం గురువారం పరామర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన కుల పెద్ద తిరుపతి కుమారుడైన కార్తీక్ చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారని అన్నారు.చిర్రం తిరుపతి కి ఇద్దరు కుమారులు, ఒక్క కూతురు ఉన్నారు. తిరుపతికి అవసరాల నిమిత్తం తక్షణం 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అలాగే జిల్లా కురుమ సంఘం తరపున అండగా ఉంటూ ఆర్థిక సహాయం చేస్తామని కురుమ కులస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటూ,ఎలాంటి ఆపదలోనైనా ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి రమేష్,భీమిని కులస్తులు కొమ్ము మల్లయ్య,చిర్రం పోశం,నారా తిరుపతి,ముదిగిరి రాజయ్య, చిర్రం పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి కుమారుడు సందీప్ రెడ్డి వివాహం సూర్యాపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది.వివాహ వేడుకలకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.హాజరైన వారిలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కందాళ దామోదర్ రెడ్డి,సురేందర్ నాయక్,మాజీ ఎంపీపీ తాడూరి లింగయ్య, మాజీ ఎంపిటిసి పన్నాల మల్లారెడ్డి,మరాఠీ రామస్వామి,పసుల అశోక్ యాదవ్,జయాకర్, బండారు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

